## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:150 | volume: 1, Issue:150 | ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## శ్రీ గురు గోబింద్ సింగ్ జీ ప్రకాశ్ ఉత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఘన నివాళులు



**న్యూఢిల్లీ:** శ్రీ గురు గోబింద్ సింగ్ జీ ప్రకాశ్ ఉత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారికి శిరసు వంచి ఘన నివాళులు అర్పించారు. ధైర్యం, కరుణ, త్యాగాలకు ఆయన జీవితం ప్రతిరూపమని పేర్కొంటూ, గురు గోబింద్ సింగ్ జీ బోధనలు సత్యం, న్యాయం, ధర్మం కోసం నిలబడాలని ప్రతి తరానికి స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. మానవ గౌరవాన్ని కాపాడే మార్గాన్ని ఆయన చూపించారని మోదీ కొనియాడారు.ని అణచివేతకు ఎదురొడ్డి నిలబడి ధర్మ రక్షణ కోసం పోరాడిన గురు గోబింద్ సింగ్ జీ జీవితం దేశానికి చిరకాల ప్రేరణగా నిలుస్తుందని ప్రధాని అన్నారు. సేవ, నిస్వార్థ త్యాగం, సమానత్వం వంటి విలువలను ఆయన ఆచరణలో పెట్టి చూపారని పేర్కొన్నారు. ఆయన బోధనలు నేటి సమాజానికి మరింత అవసరమని స్పష్టం చేశారు.నిఈ సందర్భంగా బిహార్ రాష్ట్రంలోని పవిత్ర పాట్నా సాహిబ్ గురుద్వారాను ఈ ఏడాది ప్రారంభంలో తాను సందర్శించిన సందర్భాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. అక్కడ శ్రీ గురు గోబింద్ సింగ్ జీ పవిత్ర జోరె సాహిబ్, మాతా సాహిబ్ కౌర్ జీ దర్శనం చేసుకున్న అనుభూతి తనకు ఆధ్యాత్మిక బలాన్ని అందించిందని తెలిపారు.నిశ్రీ గురు గోబింద్ సింగ్ జీ దృష్టి సేవ, త్యాగం, స్వార్థరహిత కర్తవ్యంపై ఆధారపడిందని ప్రధాని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం తరతరాలకు దారి చూపుతూ, సమాజాన్ని ధైర్యంగా, ధర్మబద్ధంగా ముందుకు నడిపిస్తుందని ఆకాంక్షించారు.

## జనవరి 5 నుంచి జాతీయ ఉపాధి హామీ పథకం
## బచావో ఉద్యమం సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** జనవరి 5వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా "మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం" బచావో ఉద్యమాన్ని ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి సమావేశంలో తీర్మానం చేసినట్లు వెల్లడించారు.నిపేదవాడి ఆకలిని తీర్చడం, ప్రతి పౌరుడికి ఉపాధికి హామీ ఇవ్వడం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన వంటి బహుళ ప్రయోజనాలతో అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేయడం, నిధులు తగ్గించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పేదలపై దాడి చేస్తోందని ఆయన విమర్శించారు.నిమహాత్ముడి పేరుతో తీసుకొచ్చిన ఈ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడం ప్రతి ప్రజాస్వామ్యవాద బాధ్యత అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్పష్టం చేసినట్లు తెలిపారు. పేదల హక్కులను కాలరాస్తున్న చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.నిఉపాధి హామీ పథకం కేవలం ఒక పథకం మాత్రమే కాదని, గ్రామీణ భారతానికి ఆర్థిక భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ పథకం వల్ల గ్రామాల్లో పనులు జరిగి, వలసలు తగ్గాయని, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం లభించిందని గుర్తు చేశారు. పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం సహించబోదని స్పష్టం చేశారు.నిజనవరి 5 నుంచి ప్రారంభమయ్యే బచావో ఉద్యమంలో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పేదల హక్కుల కోసం గళమెత్తాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల కోసం తెచ్చిన పథకాన్ని ప్రజలే కాపాడుకునే సమయం వచ్చిందని ఆయన అన్నారు.

## కర్ణాటకలో బుల్డోజర్ చర్యలు



**బెంగళూరు,** కర్ణాటకలో జరిగిన భారీ ఇళ్ల కూల్చివేతలు రాజకీయంగా, సామాజికంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. బెంగళూరు శివారులోని కోగిలు గ్రామంలో అధికారులు 200కుపైగా ఇళ్లను కూల్చివేయడంతో సుమారు 400 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వీరిలో ఎక్కువ మంది ముస్లిం కుటుంబాలే కావడంతో, ఈ చర్యపై మానవ హక్కుల సంఘాలు, రాజకీయ పార్టీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. డిసెంబర్ 22న తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో కోగిలు గ్రామం లోని ఫకీర్ కాలనీ, వాసిం లేఅవుట్ ప్రాంతాల్లో ఈ కూల్చివేతలు జరిగాయి. బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ డ్రైవ్‌లో నాలుగు జేసీబీలను వినియోగించారు. ఎలాంటి అడ్డంకులు తలెత్తకుండా ఉండేందుకు 150 మందికిపైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఉర్దూ ప్రభుత్వ పాఠశాల సమీపంలోని సరస్సు పరిధిలో ఉన్న సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించారని ప్రభుత్వం ఆరోపించింది. అయితే, స్థానిక నివాసితులు ఉత్తరాది రాష్ట్రాల్లో అమలు చేస్తున్న 'బుల్డోజర్ రాజ్యం'ను కర్ణాటకలో కూడా అనుసరిస్తున్నారని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. ఈ విషయంపై పినరయి విజయన్ కూడా తీవ్రంగా స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వ్యతిరేక రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.నిఇళ్ల కూల్చివేతల నేపథ్యంలో బాధిత కుటుంబాలకు పునరావాసం, న్యాయం కల్పించాలన్న డిమాండ్లు బలపడుతున్నాయి. ప్రభుత్వ చర్యలు చట్టబద్ధమైనవైనా, మానవీయ కోణాన్ని పూర్తిగా విస్మరించాయన్న ఆరోపణలు కర్ణాటక రాజకీయాలను మరింత వేడెక్కిస్తున్నాయి.

## నూతనంగా గెలిచిన సర్పంచులకు సన్మానం కార్యక్రమానికి
## ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచుల కోసం డీసీసీ కార్యాలయం ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్థాయిలో ప్రజాసేవ చేసేందుకు వచ్చిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ బలమురి వెంకట్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, హుజూరాబాద్ ఇంచార్జి ఒడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరేపల్లి మోహన్ పాల్గొన్నారు.నిఅలాగే ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, సంగీతం శ్రీనాథ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొని నూతన సర్పంచులను అభినందించారు.నికాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గ్రామస్థాయిలో మంచి పరిపాలన అందించి పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన
## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న రోగుల మాటలను శ్రద్ధగా విని, అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు.నిఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వైద్యులు, సిబ్బందిని కవిత ప్రశ్నించారు. మందుల లభ్యత, పరీక్షల సదుపాయాలు, సిబ్బంది సంఖ్య వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు పనిచేయాలని సూచించారు.నిప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యత మరింత మెరుగుపడాలని కవిత అభిప్రాయపడ్డారు. రోగుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.నిఈ కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని కవిత తెలిపారు. ఆసుపత్రి సందర్శనతో రోగులు, వారి కుటుంబ సభ్యుల్లో కొంత భరోసా నెలకొంది.

## ఉగ్రదాడి జ్ఞాపకాలను దాటేసిన పర్యాటకులు



**పహల్గామ్,** కొన్ని నెలల క్రితం జరిగిన భయానక ఉగ్రదాడి జ్ఞాపకాలను పక్కనబెట్టి పర్యాటకులు మళ్లీ జమ్మూ కశ్మీర్ వైపు అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా లోయలోని అందమైన పర్యాటక కేంద్రం పహల్గామ్ కొత్త సంవత్సర వేడుకలకు కేంద్రంగా మారుతోంది. శనివారం నుంచే పెద్ద సంఖ్యలో పర్యాటకులు పహల్గామ్‌కు చేరుకుంటుండటంతో కశ్మీర్ లోయలో మళ్లీ పర్యాటక కళ కనిపిస్తోంది.ఏప్రిల్ దాడి తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటకుల్లో భరోసా నింపేందుకు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం పెరుగుతున్న పర్యాటకుల రాక, కశ్మీర్ పర్యాటక రంగం మళ్లీ పుంజుకుంటుందన్న ఆశలకు బలం చేకూరుస్తోంది. శాంతి, భద్రత కొనసాగితే రాబోయే రోజుల్లో కశ్మీర్ మళ్లీ దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల హబ్‌గా మారుతుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

## దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**-డిసెంబర్27 హన్మకొండ జిల్లా; నడికూడ మండలం...**

**(మన వార్త ప్రతినిధి రమేశ్)** నడికూడా మండలం ముస్త్యాలపల్లి గ్రామంలోని మహమ్మద్ ఖాజా ఖాద్రి దర్గా యందు ఉర్సు షరీఫ్ అజాజ్ మదర్ షావలి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం చాధర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దర్గాకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని,ఉర్సు షరీఫ్ అజాజ్ మదర్ షావలి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మత సామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి,దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం ముస్తాలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛ ఇవం హరిత్ విద్యాలయ రేటింగ్(ూఎఎ= )రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ ని శాలువాతో ఎమ్మెల్యే సన్మానించారు.



## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

**-శివసేన యూత్...**

**బెజ్జంకి, డిసెంబర్ 27( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లి లో ఇటీవల కాల్వ శ్రీనివాస్ అనారోగ్య కారణాల వలన మరణించినందున వారి యొక్క కుటుంబాన్ని శివసేన యూత్ వారు పరామర్శించి, వారికీ మనోధర్యం కల్పించి, అనంతరం వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేశారు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు అందులో ఒక 9 నెలల పాప ఉన్నారు. ఈ సందర్బంగా శివ సేన యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సాధ్యమైనంతవరకు సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి గుబిరె హరి ప్రకాష్,ఉపాధ్యక్షులు అంతటి రాకేష్, బోనగిరి బాబు యూత్ సబ్యులు ఎలిగే సతీష్, సంగెం మహేందర్,లింగాల కమలాకర్, బోనగిరి రఘువర్ధన్,దొంతరవేణి మహేష్ తది తరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీలో చేరిన గుగ్గిళ్ళ గ్రామ సర్పంచ్ మల్లయ్య

**-పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి...**

**బెజ్జంకి,డిసెంబర్ 27( మన వార్త ప్రతినిది** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య,మాజీ ఎంపిటిసి సీత భూమయ్య భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో హైదరాబాదులో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వి శుభాష్ ఆధ్వర్యంలో గుగ్గిళ్ల సర్పంచ్, మాజీ ఎంపిటిసి భారతీయ జనతా పార్టీలో చెరగా వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపివ్వడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బీజేవైఎం మండల కార్యదర్శి సోరుపాక లక్ష్మన్ కుమార్, చెప్యాల రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీపూర్ గ్రామంలో గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**బెజ్జంకి, డిసెంబర్ 27(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో వెటర్నరీ డాక్టర్ దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ కొరకు నట్టల మందు లక్ష్మీపూర్ సర్పంచ్ ముక్కిస కవిత- రత్నాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ గంగాధర హరీష్ చేతుల మీదుగా నట్టల మందు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నివారణ పంపిణీ ఉచితంగా వేస్తున్న నట్టల టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ చేర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, 9వ వార్డ్ సభ్యులు ముక్కిస రత్నాకర్ రెడ్డీ, ముక్కెర నర్సయ్య, జక్కుల రమేష్, ముక్కెర శ్రీను, కనుకయ్య, లచ్చయ్య, ఐలయ్య, మల్లేష్, పోషయ్య, మొండయ్య, భూమయ్య, రాయనర్సు, జక్కుల రాజయ్య, కట్ట సంపత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు




## మా గ్రామంలో బెల్ట్ షాపులు రద్దు చేయాలి

**-చిలుకూరు గ్రామ ప్రజలు ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన...**

**మధిర డిసెంబర్27( మన వార్త ):** మధిర మండలం చిలుకూరు గ్రామంలో బెల్ట్ షాపుల్లో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చిలుకూరు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో మధిర ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ఎక్సైజ్ ఎస్ ఐ సి.జనార్దన్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ, గ్రామంలో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని మద్యం బాటిళ్లపై స్టిక్కర్లు లేకుండా ఆంధ్రా నుండి మద్యం తీసుకువచ్చి చిలుకూరు గ్రామంలో అమ్ముతున్నారని ఈ మందు వల్ల గ్రామంలో ప్రతిరోజు అల్లర్లు జరుగుతున్నాయని ఈ అల్లలను అరికట్టాలంటే వెంటనే మద్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో బెల్ట్ షాపులు పట్ల అనేక సందర్భాల్లో అధికారులకు పోలీసు వారికి ఎక్సైజ్ శాఖ వారికి విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదన్నారు. అందుకే నిఈరోజు మహిళలు పనులన్నీ వదులుకొని ఎక్సైజ్ కార్యాలయం ఎదుటకు వచ్చి ఆందోళన చేయాల్సి వచ్చిందని అన్నారు. ఈరోజు నుండి బెల్ట్ షాపులను రద్దు చేయకపోతే రేపటి నుండి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు,సవరం వెంకటేశ్వర్లు,నిడమానురి సంగమేశ్వర రావు,లగడపాటి వెంకయ్య, వీరబాబు,కృష్ణ,శేషగిరి, నిడమానురి సత్యం,చాట్ల రమేష్,చాట్ల దాసు,జానపాటి తిరుపతిరావు,మల్ల వెంకట రామ,మల్ల వెంకట్ రావమ్మ, రేగమూడి రాణి, నిడమానూరి రాజ్యలక్ష్మి, రాజేశ్వరి,రాయల లలితమ్మ,పిక్కిలి వెంకట్ రావమ్మ,కృష్ణ,శిరీష, తదితరులు పాల్గొన్నారు.



## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దేశాలుడు కామ్రేడ్ కేవల్ కిషన్...

**-ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్...**

**చేగుంట డిసెంబర్ 27 ( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో కామ్రేడ్ కేవల్ కిషన్ 65వ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద రాష్ట్ర ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట యోధులు పేదల ఆరాధ్య దైవం కామ్రేడ్ కేవల్ కిషన్ అని ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి అని ఆయన అన్నారు, పేదల సంక్షేమం కోసం పరితపించిన పోరాట యోధులు నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు కేవల్ కిషన్ అని అన్నారు, మెదక్ ప్రాంతంలోని జమీందారుల ఆగరాలతో విసిగి వేసారిన పేదలను ఒకటి చేసి ప్రజా పోరాటాలు నిర్వహించారని భూ పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిపెట్టిన మహనీయుడని వారు కొనియాడారు, కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి వారి హక్కుల సాధనకు కృషి చేశారని అలాంటి మహనీయుని ప్రజలు స్మరించుకుంటూ ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం ప్రశంసనీయమని తెలిపారు కామ్రేడ్ కేవల్ కిషన్ ఆశయ సాధన కోసం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు, ముదిరాజ్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి, శ్రీనివాస్, జగన్, సంతోష్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు



## స్వేచ్ఛాయుత విద్యకు తొలిమెట్టే ప్రభుత్వ పాఠశాలలు

**-విద్యావేత్త మాటూరి పుష్ప...**

**మధిర డిసెంబర్27( మన వార్త):** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో చక్కని విద్యను అభ్యసించగలుగుతారని మాటూరు గ్రామ నివాసి డాక్టర్ మాటూరు పుష్ప, హైదరాబాదులోని విస్డం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురు వినయ్ జీలు పేర్కొన్నారు. నిశనివారం మాటూరు ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి హైదరాబాద్ నుంచి హాజరైన పుష్ప, వినయ్ లు పాఠశాల విద్యార్థుల ప్రగతిని పరిశీలించి చక్కని కృషి చేస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ని ఈ సందర్భంగా డాక్టర్ పుష్ప మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణానికి మారుపేరు ప్రభుత్వ పాఠశాలలు. కావున ఇటువంటి పాఠశాలలో విద్య నేర్చుకున్న విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు వారి తల్లిదండ్రుల శ్రమ వృధా కాకుండా చక్కగా చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మార్చి 2026లో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. అనంతరం విస్డం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురు వినయ్ జీ మాట్లాడుతూ బాల్యదిశ నుంచే విద్యార్థులు యోగా ద్వారా మానసిక ప్రశాంతతను సాధించవచ్చని తద్వారా ఒత్తిడి లేని విద్య నేర్చుకొని భవిష్యత్తులో పోటీ పరీక్షలు సైతం సులువుగా ఎదుర్కొని విజయం సాధించవచ్చునని తెలిపారు. ని అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి దాతల సహకారం చాలా కీలకమైందని మాటూరు ఉన్నత పాఠశాల అభివృద్ధికి చక్కని ప్రోత్సహిస్తున్నటువంటి డాక్టర్ మాటూరు పుష్పకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ని ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## పొత్తూరులో సీసీ కెమెరా ప్రారంభం...

**-3వ వార్డు సభ్యుడు తోడేటి సతీష్ చొరవతో భద్రతా చర్యలు...**

**ఇల్లంతకుంట డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలో శనివారం 3వ వార్డులో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుడు తోడేటి సతీష్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాను సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు భద్రత మరింత మెరుగుపడేలా రాబోయే రోజుల్లో గ్రామంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ విపిఓ కొమురయ్య పాల్గొని,సీసీ కెమెరా ఏర్పాటు చేసిన వార్డు సభ్యుడు తోడేటి సతీష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్,బండారి మహేష్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,కుంభం శ్రీను,మహేందర్,శ్రీనివాస్,చెరుకు అభి,కార్తీక్,అనిల్,జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



## సిల్లార్ పల్లిలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి: నాప శివ

**కల్వకుర్తి.డిసెంబర్ 27మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 6వ వార్డు సిలార్ పల్లిలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కల్వకుర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివకోరారు కల్వకుర్తి మున్సిపల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఆర్డిఓ ఆఫీసులో సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సిల్లారిపల్లిలో హిందూవులకు స్మశాన వాటిక లేనందున హిందువులు మరణించినప్పుడు చాలా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని కాబట్టి స్థానికంగా ఉన్న ప్రభుత్వ భూమిని హిందూ స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ,సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు అభి గౌడ్,రఘుచారీ,మ్యాకల శ్రీనివాసులు,ప్రవీణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు




## ఎల్కతుర్తి విలేకరులను ఘన సన్మానించిన హింగే భాస్కర్

**-టీఆర్ఆర్ఎస్ హనుమకొండ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్...**

**ఎల్కతుర్తి, డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి** నిఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాకతీయ వనవిహార్‌లో తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) ఆధ్వర్యంలో మండల విలేకరులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఆర్ఎస్ హనుమకొండ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై పాత్రికేయ మిత్రులను సన్మానించారు. నిఈ సందర్భంగా ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు చిర్ర ఉదయ చందర్, శ్రీ రామోజీ సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి సదానిరంజన్, సహాయ కార్యదర్శి కోలిపాక శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, కోశాధికారి కందుకూరి మహేశ్వర చారి పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు , అంబాల ప్రవీణ్, నరేష్ బెజ్జంకి, బొంకూరి వంశీ, చిలుముల ప్రమోద్, ఎర్రోళ్ల రాజబాబు, అడ్డూరి అనిల్, కర్రె తిరుపతి తదితరులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు.



## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ తప్పనిసరి ఇవ్వాలి : ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్

**ఎల్కతుర్తి డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి** హుస్నాబాద్ నియోజకవర్గంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం రోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు హాజరై జర్నలిస్టుల



సమస్యలపై చర్చించుకోవడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ ఎంఎస్ నెంబర్ 252 లోని లోపాలను వెంటనే సవరించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న జీవో నెంబర్ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు చిన్న పత్రికలకు కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను తెలుగులోకి తీసుకు వస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కోరుతూ అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ తో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా నాయకులు కానీ సంస్థలు కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జీవో నెంబర్ 252 లోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రతి ఒక్క జర్నలిస్టుకు చిన్న పెద్ద తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడియేషన్ అందే విధంగా ప్రభుత్వం దృష్టి సాధించాలని ఈ సందర్భంగా కోరారు లేనిపక్షంలో జర్నలిస్ట్ సంఘాలతో ఏకమై జర్నలిస్టులు అందరూ రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లకు ఘనంగా సన్మానం

**-బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు...**

**బెజ్జంకి,డిసెంబర్ 27( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండంలోని వివిధ గ్రామాలలో గెలిచిన నూతన సర్పంచ్ లను బెజ్జంకి శ్రీధర్,బెజ్జంకి క్రాసింగ్ గాజె రవళి శ్రీనివాస్ ,బేగంపేట ఎల




విజయం,చిలాపూర్ శానాగొండ స్వరూప,చిలాపూర్ పల్లి ఎర్రవల్లి శ్రీనివాస్,దాచారం భైరా మనసా, గాగిల్లపూర్ ఎర్రల జానకి, గూడెం గుడెల్లి శ్రీకాంత్, గుండారం తాళ్ళపల్లి బిమయ్యా, లక్ష్మిపూర్ ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి, ముత్తన్నపేట్ గుర్రాల అనురాధ ,పోతారం సింగిరెడ్డి రాజిరెడ్డి,రాంసాగర్ ఇంగాల లక్ష్మి ,వడ్లూర్ పులి రమేష్,తోటపల్లి కవ్వంపల్లి అశ్విని శ్రీనివాస్ ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచ్ లను గ్రామ పంచాయతీ కార్యాలయాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఐ ప్రచార కమిటీ చైర్మన్ ఐ ఎన్ సి పార్టీ సీనియర్ నాయకులు రాసూరి మల్లికార్జున్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి చెన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముందస్తుగా నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా ఎన్నికల్లో గెలిచే వరకు మాత్రమే రాజకీయ కోణంలో చూడాలని గ్రామస్తులను మహిళలను యువకులను అందరినీ గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని అంతే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను నిస్వార్థంగా అర్హత కలిగిన పేద ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అభివృద్ధి సంక్షేమం తదితర అంశాల్లో ఉన్నతాధికారుల సూచనలతో స్థానిక రాజకీయ ప్రముఖులతో కలిసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

## స్పందించిన ఉన్నతా ధికారులు



**పెబ్బేరు.డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలం వై.శాఖపూర్ నూతన సర్పంచ్ కె.ఎన్.నికిత వైద్య విద్యార్థిని ఈనెల 23న వనపర్తి జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రామంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేయగా స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య,ఎంపీఓ రోజా శనివారం వై.శాఖపూర్ గ్రామానికి వచ్చి సర్పంచ్, వార్డు సభ్యులను కలిసి గ్రామ సచివాలయంలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## గిరిజన మ్యూజియం సందర్శన విద్యార్థులకు ఆకట్టుకుంది : కరస్పాండంట్ కిషోర్

**-పాత గిరిజన ఆచారాలపై విద్యార్థులకు అవగాహన గిరిజన వారసత్వాన్ని కాపాడే చైతన్యం విద్యార్థుల్లో పెంపొందించాలని పిలుపు...**

**భద్రాచలం, డిసెంబర్ 27: (మన వార్త ప్రతినిధి).** భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని ట్రైబల్ మ్యూజియాన్ని భద్రాచలం దివ్య హైస్కూల్ విద్యార్థులు సందర్శించారు. పాతకాలపు గిరిజనుల జీవన విధానం, ఆచారాలు,



కళాకండాలు, వస్తువులు ప్రదర్శించడంతో విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తిందని పాఠశాల ప్రిన్సిపాల్ & కరెస్పాండెంట్ ఎస్.వి. కిషోర్, కె.వి. రమణ తెలిపారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు 170 మంది విద్యార్థులు, ఎనిమిది మంది ఉపాధ్యాయులతో కలిసి శనివారం మ్యూజియాన్ని సందర్శించారు. విద్యార్థులు మ్యూజియంలో ఉన్న కళాఖండాలను ఆసక్తిగా వీక్షించడమే కాకుండా మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడాస్థలంలో ఆటలు ఆడుతూ సరదాగా గడిపారు. విద్యార్థులకు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించేలా ప్రదర్శనలను తెలుగులో వివరించడం సంస్థ ప్రత్యేకత అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. గిరిజనుల సంప్రదాయం అంతరించిపోకుండా కావలసిన చైతన్యం ఈ మ్యూజియం ద్వారా లభిస్తోందన్నారు. అలాగే కోయ భాష నేర్చుకొని గిరిజన సంస్కృతిని కాపాడేందుకు కృషి చేస్తున్న పి.ఓ. రాహుల్‌కు పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన బోటింగ్ పాయింట్, సెల్ఫీ జోన్, పాతకాలపు గుడిసెల నమూనాలు ఆకర్షణగా నిలిచాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, భారతి, రహమాన్, కాసిం, నరేష్, విజయరామ్, మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత...**

**మంచిర్యాల, డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి):** జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య




ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఏంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా, అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో పిసిపిఎన్డిటి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరం నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు నమోదు అయి ఉండాలని, అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును అని వివరాలను ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానల్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. పిసిపి ఏంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరాలు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్జిఓ డా, చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా, నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేకలుగొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమం పశుపాలకులకు వరం



**-సర్పంచ్ నారమ్మ గారి హేమలత...**

**పెబ్బేరు.డిసెంబర్ 27 ( మన వార్త ప్రతినిధి)** రంగాపురం గ్రామంలో పెబ్బేరు పశువైద్య శాల ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలలో నట్టల (పురుగులు) నివారణకు ప్రత్యేక మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం గ్రామ పశుసంపదను ఆరోగ్యవంతంగా కాపాడేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.నిఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నారమ్మ గారి శ్రీమతి హేమలత కృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండల పశువైద్యుడు బి. విజయకుమార్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ కర్ణాకర్.ఓఎస్ అబ్దుల్ జలీల్అధికారులు నేరుగా మందులు ఇస్తూ పశుపాలకులకు నట్టలు మేకలు గొర్రెల రక్తాన్ని పిలిచి బలహీన పరుస్తాయి.సకాలంలో ఈ మందులు ఇవ్వడం వలన జంతువులు.ఆరోగ్యంగా ఉండి పాల ఉత్పత్తి పెరుగుతుంది నిపశుపాలకులకు ఆర్థిక నష్టాలు తగ్గి.ఆదాయం పెరుగుతఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామీణ భారతంలో పశుసంపద అభివృద్ధికి మైలురాళ్లుగా నిలుస్తాయి.ని ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలి...



**-ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్...**

**పెబ్బేరు.డిసెంబర్ 27 ( మన వార్త ప్రతినిధి)** మేకలు,గొర్రెలకు నట్టలనివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్,లైవ్ స్టక్ అసిస్టెంట్ శివాజీ అన్నారు. పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ... రైతులు విధిగా తమకు చెందిన పశువులకు నట్టల నివారణ మందును వేయించాలని సూచించారు,పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పశువుల్లో అనారోగ్యాలకు నట్టలు కారణమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి సాగర్,దాది రాముడు,కటికల ఎల్లస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షుడు కావలి బాలస్వామి(చిన్నోడు) యాదవ సంఘం అధ్యక్షుడు దాది శేఖర్,శంకర్ రెడ్డి,పులేందర్ రెడ్డి,గొల్ల మన్యం,దారపోగు వెంకటేష్,ప్రకాష్ చారి,దేవర్ల బీసుపల్లి,బెరికి లక్ష్మన్న,గడ్డం శేఖర్,బన్నీ, నక్క గోవిందు,బెరికి రాజశేఖర్,యుగంధర్,పశు వైద్య సిబ్బంది కరుణాకర్,జలీల్ పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభ

**-విజయవంతం చేయండి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మొటం కుమారస్వామి...**

**కమలాపూర్ డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి** కమలాపూర్ మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం



భవనంలో ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడుదలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన ముదిరాజ్ సోదరులందరినీ తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన హైదరాబాదులోని రవీంద్రభారతిలో సత్కారం చేయుటకు నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ జాతిరత్న కాసాని జ్ఞానేశ్వర్ మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కౌన్సిల్ ఉపసభాపతి బండ ప్రకాష్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ తదితరులు పాల్గొని ముదిరాజ్ ఆ సర్పంచ్లను సన్మానించడం జరుగుతుంది ఈ సందర్భంగా పోస్టర్ను కమలాపూర్ మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో మహాసభ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మొటం కుమారస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ ముదిరాజులను ఏకీకృతం చేసి ముదిరాజు సమస్యల పరిష్కారానికి మరియు రిజర్వేషన్ల సమస్య పరిష్కారం కోసం తద్వారా జాతి ఆర్థిక రాజకీయ సామాజిక అభివృద్ధి సాధించడం కోసం గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు ఉద్యమించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ మచ్చ పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు మొటంరమేష్ కార్యదర్శి మొటం నిరంజన్ ఆ కార్యవర్గ సభ్యులు బిక్షపతి మొటం కుమారస్వామి బండి కొమురయ్య మొటంవెంకటస్వామి బెల్లంపల్లి కుమారస్వామి బండి తిరుపతిమాజీ అధ్యక్షులు మొటమ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు మొటమ్ నాగరాజు బండి వంశీ గంధసిరి చంద్రయ్య జంగిలి రమేష్ మొటమ్ శ్రీనివాస్ సారంగం మొటం చరణ్ కేదారి అశోక్ శ్రీను జంగిలి అరుణ్ శ్రీరామ్ సంపత్ బండి పోచెంధర్ మొటం బన్నీ తిరుపతి కొండ చంద్రమౌళి గంధసిరి సదయ్య బెల్లంపల్లి శీను గంధశ్రీ శ్రావణ్ శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కమలాపూర్ జనశక్తి రిపోర్టర్ పుల్ల సందీప్ జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథిగా హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్...**

**కమలాపూర్ డిసెంబర్ 27 మన వార్త ప్రతినిధి** కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జన శక్తి దిన పత్రిక రిపోర్టర్ పుల్ల సందీప్ జన్మదిన వేడుకలు టీజేయు సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమలాపూర్ టీజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ జన శక్తి దిన పత్రిక కమలాపూర్ మండల రిపోర్టర్ పుల్ల సందీప్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని విలేకరి గా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని అయన అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి టీజేయు సభ్యులు పుల్ల సందీప్ ని ఆశీర్వదించారు. జన శక్తి దిన పత్రిక రిపోర్టర్ పుల్ల సందీప్ మాట్లాడుతూ నాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులందరికి మరియు జన శక్తి దిన పత్రిక పాఠకులకు మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్,మండల ప్రధాన కార్యదర్శి, పెండెం రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి జూపాక విక్రం, జిల్లా సహాయ కార్యదర్శి వెంగళ విజయ్,సభ్యులు కుమ్మరి ప్రకాష్, ఎర్రం, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




## అక్రిడేషన్ జీవో 252ను వెంటనే రద్దు చేయాలి

**-టీఎస్ జేయు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం...**

**మంచిర్యాల, డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ కోసం జారీ చేసిన జీవో నెంబర్ 252 ను వెంటనే రద్దు చేయాలని టీఎస్ జేయు యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజు పటేల్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిజాన్ని వృత్తిగా భావించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఉరితాడు లాంటి జీవోను ప్రభుత్వం తీసుకువచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను, రక్షణను హరించేలా తీసుకువచ్చిన 252 జీవో ను వెంటనే రద్దు చేయాలని జర్నలిస్ట్ యూనియన్, సంఘాలకు అతీతంగా జర్నలిస్టులందరూ నిరసనలో డిమాండ్ చేశారు. జిల్లాకు రెండు అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేస్తామంటే యాజమాన్యాలు ప్రభుత్వాలు స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగా జీవో నెంబర్ 252 తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ సంఘాల నాయకులు, విలేకరులు పాల్గొన్నారు.



## డ్రోన్ ద్వారా వరి విత్తడం పై ప్రయోగం..



**జమ్మికుంట, డిసెంబర్ 27( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా వరి విత్తడం పై శనివారం పరిశీలన క్షేత్రం నిర్వహించారు. నిదీనిలో భాగంగా డా. ఎన్. వెంకటేశ్వరరావు, సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ డ్రోన్ ద్వారా నేరుగా వరి విత్తే పద్ధతి పై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ వారు మారుత్ డ్రోన్ కంపెనీ వారి తో కలిసి ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోని 3 జిల్లాలో ప్రయోగ పూర్వకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం, ఆదిలాబాద్ వారు నోడల్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుందని తెలిపారు. నిఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు జె.విజయ్, జి. వేణు గోపాల్, ఎల్.మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు అచ్యుత్, మహేందర్, రాజేష్, పంతపురి యాదగిరి, ఆర్.ఏ.ఆర్.ఎస్ మధ్య తెలంగాణ మండలి సభ్యులు, వివిధ గ్రామాల ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం..



**జమ్మికుంట, డిసెంబర్ 27( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జమ్మికుంట యూనిట్ సర్వసభ్య సమావేశం జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య అధ్యక్షతన పట్టణములోని చాణక్య డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట యూనిట్ గత మూడు సంవత్సరములుగా పెన్షనర్స్ కు అందించిన సేవలను కొనియాడారు. పెన్షనర్స్ పెన్షనరీ బెనిఫిట్స్, ఈ హెచ్ ఎస్, ఓ పి ఎస్ అమలు కొరకు జిల్లా రాష్ట్ర శాఖలు తీసుకున్నటువంటి అనేక ధర్నా కార్యక్రమాలలో పాల్గొని జమ్మికుంట శాఖ ప్రతిష్టను ఇనుమడింప చేయడము అభినందించదగ్గ విషయం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము పెన్షనరీ బెనిఫిట్స్ ఏక మొత్తంగా పెన్షనర్స్ అందరికీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరము ఎన్నికల అధికారి చందుపట్ల జనార్ధన్ పరిశీలకులు కట్ట నాగభూషణ చారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడిగా శీలం మల్లేశం, అధ్యక్షుడిగా గరిగ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా చందుపట్ల చక్రపాణి, జక్కు లక్ష్మయ్య, సిహెచ్ సునీత దేవి, ఎస్ సారభద్ర స్వామి, ప్రధాన కార్యదర్శిగా బి ఉమాదేవి, కోశాధికారిగా కే రామచంద్రం, కార్యదర్శులుగా వేల్పు కొండ రామయ్య, సిహెచ్ బాబయ్య, బి రాజయ్య, కాజా మొయినుద్దీన్, జిల్లా కౌన్సిలర్ గా కట్ట నాగభూషణ చారి, మేక మల్ల సుధాకర్, మారేపల్లి మొగిలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం చేకూర్చే జీవో 252ను వెంటనే సవరించాలి

- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందించాలి...
- జర్నలిస్టుల సంక్షేమపై ప్రభుత్వ కాలయాపనను సహించబోము...
- టి యు డబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా...
- రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట 100 మంది జర్నలిస్టులతో భారీ నిరసన....




**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 27 (మన వార్త )** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 252 జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టి యు డబ్ల్యూ జే హెచ్143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. జీవోను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద చలో కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మెజారిటీ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోతారన్నారు. జీవోను రూపొందించిన విధానం జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాయడమేనని లాయక్ పాషా మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో జర్నలిస్టులు తమ ప్రాణాలను, ఉద్యోగాలను పణంగా పెట్టి పోరాడారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమికను పోషించిన జర్నలిస్టు సమాజంపై నేడు ప్రభుత్వం కక్ష గట్టడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ఈ జీవోను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ కాలయాపన విధానం సరైంది కాదన్నారు. 252 జీవోను సవరించాలి. జర్నలిస్టుల సంక్షేమం కోసం సత్వర చర్యలు తీసుకోని ఎడల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ల నేతృత్వంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా టెమ్జా అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, గౌరవ సలహాదారులు రాపల్లి సంతోష్ లతోపాటు వివిధ మండలాల ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం, యూనియన్ నాయకులు, సుమారు 100కు పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు వసతులు కల్పించండి

**-జర్నలిస్టు సంఘాల (జేఏసీ) ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం...**

**మంచిర్యాల, డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాలలో పనిచేసే వారందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఉచిత విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్, 60 ఏళ్ళు పై బడిన వారందరికీ పెన్షన్ పథకం, ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు చేయాలని, సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో 'మహా జాతర' నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించి, జర్నలిస్టులు ఇద్దరి వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలం కాదంటూ.. సభ ఘనంగా నిర్వహిచాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా 48 సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి మాట్లాడుతూ, సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అంతర్గత ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగా అక్రెడిటేషన్ నాటకానికి తెర లేపిందని, జివో 252ను వెంటనే తప్పులన్నంటినీ సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షోపన్యాసం చేసిన మామిడి సోమయ్య మాట్లాడుతూ, గత పాతికేళ్ళ క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నారని, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కే కోటేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వ ఏర్పాటులో కేబుల్ టీవీ, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా పాత్ర మరువలేనిదని, గతంలో జర్నలిస్టుల వ్యతిరేకంగా ఉన్న అన్ని జీవోలను అంచెలంచెలుగా ఢిల్లీలో ధర్నాలు చేసి వాటిని రద్దు చేయించామని, ఇప్పుడు జరుగుతున్న అక్రెడిటేషన్ రాద్ధాంతాలకు వెంటనే నిలిపి చేయాలని, సమస్యని సామరస్య పూర్వకంగా పరిష్కారించాలని ఆయన అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జర్నలిస్టులు అందరూ తమ చేతుల్లో ఉన్నారని చెప్పుకొని పదవులు పొందుతున్నారని, వీళ్ళ అవకాశ వాద రాజకీయాల కారణంగా ప్రభుత్వం కళ్ళు కప్పి పబ్బం గడుపుకుంటున్నారని, పాతికేళ్ళుగా ఏమి చేయలేక, ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, జర్నలిస్టుల మహా జాతరతో వాళ్ళ బతుకు బయట పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల ఆనందం, కె కరుణాకర్, వెంకటరత్నం, కోలా శ్రీనివాస్, కన్నూరి రాజు, పడాల వంశీ, ఖమ్మంపాటి సాయి చందర్ గౌడ్, ఆర్ శ్రీనివాస్ గౌడ్, కందుకూరి యాదగిరి, బి రమేష్ కుమార్, ఎం శ్రావణ్ కుమార్, బందేల రాజశేఖర్, కొండా శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, ఏఐడబ్ల్యూజెఎ ప్రతినిధులు సిహెచ్ వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజు నరసింహ, డివిఐన్ ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజనర్సింహ, సి. హెచ్. శ్రీధర్, ఎం పురుషోత్తం, డా.కే అంజిరెడ్డి, పి సుధాకర్ గౌడ్, వి నరేష్, పి అశోక్ గౌడ్, నీలం బాలరాజ్, కే రవీందర్ గౌడ్, సత్యం రాంపల్లి, వెంకట యోగి రఘురాం, మహేష్ కుమార్, సంతోష్ కుమార్, బి ఎన్ చారి, రాజు, రియాజ్, ఎండి కరీం, సవల్కేర్ శ్రీధర్, మెడిశెట్టి వెంకటేశ్వర్, ఎస్ శ్రీనివాస్ రావు, ప్రమోద్ కుమార్, జె బాలకృష్ణ, నరేష్ బుచ్చి రెడ్డి, ఎస్ శివప్రసాద్ గౌడ్, లక్కుద్దీన్, శోభన్ బాబు, వేణుగోపాల్, ఆర్ వి ఎల్ ఎన్ ప్రసాద్, దారం జగన్నాథం రెడ్డి, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నంబి పర్వతాలు, సి హెచ్ శ్రీనివాస్, రావికంటి శ్రీనివాస్, కె బాపురావు, వివిధ జిల్లాల ప్రతినిధులు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు. నినిజర్నలిస్టు సంఘాల జేఏసీ ఏర్పాటునినికన్వీనర్లుగా మామిడి సోమయ్య, కే కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, మమతా రెడ్డి, బైసా సంగీత, కో-కన్వీనర్లుగా శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, కందుకూరి యాదగిరి, సత్యం గౌడ్, లాయఖుద్దీన్, పురుషోత్తం, చింతకాయల వెంకటేశ్వర్లు, రాజనర్సింహ, డి ఎల్ ప్రసాద్ లతో పాటు పలువురు కో- ఆర్డినేటర్లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఈ ఏర్పడింది.




## పాఠశాల అభివృద్ధికి మహాసేన (మాదిగ) యూత్ విరాళం




**వేములవాడ డిసెంబర్ 27 (మన వార్త )**శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కనగర్తిలో పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా మహాసేన (మాదిగ) యూత్ ఆధ్వర్యంలో హెడ్ మాస్టర్ వినోద్‌కుమార్ కు రూ.5,000/- విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, "తాము చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకోవాలనే భావనతో యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహాసేన యూత్ సభ్యులను హెడ్ మాస్టర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి సహకారం మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు.

## కాంగ్రెస్లో చేరిన చందంపేట సర్పంచ్ నాయిని...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 27 ( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామ సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు వార్డు సభ్యులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు స్వామి, బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందని, గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 1వ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపీ రవి కుమార్

**మంచిర్యాల, డిసెంబర్ 27 (మన వార్త ప్రతినిధి):**పోలీసు వార్షిక తనిఖీలో భాగంగా జిల్లాలోని బెల్లంపల్లి 1వ పట్టణ పోలీస్ స్టేషను శనివారం ఏసీపీ రవి కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ సీఐ కే శ్రీనివాసరావుతో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ సిబ్బంది వివరాలు, వారికి కావాల్సిన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా ముఖ్యంగా రిసెప్షన్ లో ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ స్వప్న తో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ అనేది కీలక పాత్ర పోషిస్తుందని, వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదు దారులని ఆత్మీయతతో పలకరించి వారి సమస్యను పరిష్కరించే భరోసా కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ సంబంధించిన కేడి, డిసి, సస్పెక్ట్ సీట్లకు సంబంధించిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఈ సంవత్సరంలో నమోదైన కేసు వివరాలను, ఎన్ని కేసులు చార్జి సీట్ వేయబడ్డాయ, ఇంకా ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వాటికి గల కారణాలను అడిగి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో భాగంగా ఏసిపి సీఐ కె శ్రీనివాసరావుతో పాటు ఇతరత సిబ్బందితో ముచ్చటిస్తూ, కొత్త సంవత్సరం వస్తున్న కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా తమ విధులలో నిమగ్నమై ఉండాలని సూచించారు.



## అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించండి...

**-ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి...**

**హైదరాబాద్, డిసెంబర్ 27(మనవార్త)** తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ ప్రతినిధి వర్గం శనివారం సమాచార భవన్ లో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంకను కలసి 252 జీవో లో తీసుకు రావలసిన మార్పులను సూచించింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావులతో పాటు నాయకులు రఘురాం, పద్మనాభరావు తదితరులు కమీషనర్ తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అక్రిడిటేషన్ల జీవోకు తగిన సూచనలు చేస్తూ మార్పులు నిసూచించాల్సిందిగా ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి కమిషనర్ సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ ప్రతినిధి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది.అదే విధంగా వార, పక్ష,మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 నిపాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులకు విధించిన 30 సంవత్సరాల అనుభవ నిబంధనలను 15 సంవత్సరాలకు కుదించాలని కోరారు.



## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన

**పశ్చిమ గోదావరి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు పశ్చిమ గోదావరి జిల్లా పెదమైనవానిలంక గ్రామాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామీణ అభివృద్ధి, డిజిటల్ నైపుణ్యాలు, తీర ప్రాంత రక్షణకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడే కార్యక్రమాలు కూడా షెడ్యూల్లో ఉన్నాయి.నిపెదమైనవానిలంకలో ఏర్పాటు చేసిన డిజిటల్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు మంత్రి సర్టిఫికెట్లు అందజేయనున్నారు. అలాగే కృత్రిమ మేధస్సు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే దిశగా చేపట్టిన చర్యలను సమీక్షించనున్నారు. ఈ కార్యక్రమాలు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెంచే లక్ష్యంతో రూపొందించబడ్డాయి.నితీర ప్రాంతంలో సముద్రపు కోత నివారణ కోసం నిర్మిస్తున్న రక్షణ గోడ పనులను కూడా మంత్రి పరిశీలించనున్నారు. తరచూ సముద్రపు అలల ప్రభావంతో నష్టపోతున్న తీర గ్రామాలకు ఈ పనులు ఎంత మేర రక్షణ కల్పిస్తున్నాయో క్షేత్రస్థాయిలో తెలుసుకునే ఉద్దేశంతో ఈ తనిఖీలు నిర్వహించనున్నారు. తీర ప్రాంత ప్రజల భద్రత, జీవనోపాధి పరిరక్షణపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇది కీలకంగా భావిస్తున్నారు.నికావిటం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతి సోమేశ్వర స్వామి ఆలయాన్ని కూడా మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రధాన మంత్రి నిర్వహించే కార్యక్రమాన్ని వీక్షించనున్నారు. విద్యార్థులు, స్థానిక లబ్ధిదారులతో నేరుగా సంభాషించి వారి అభిప్రాయాలు తెలుసుకునే కార్యక్రమంతో ఈ పర్యటన ముగియనుంది.



## మారేడుమిల్లి అటవీ ప్రాంతాలకు వెళ్లొద్దు



**అల్లూరి సీతారామరాజు జిల్లా :** అటవీ అందాలతో పర్యాటకులను ఆకర్షిస్తున్న మారేడుమిల్లి ప్రాంతంలో భద్రతాపరమైన ఆందోళనలు నెలకొన్నాయి. ఇటీవల పర్యాటకుల రాక పెరగడంతో, అక్కడికి వెళ్లే వారికి పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. గత నెలలో ఈ ప్రాంతంలో ఎన్‌కౌంటర్లు జరిగిన నేపథ్యంలో భద్రతా దళాలు విస్తృత కూంబింగ్ చేపట్టాయి. కూంబింగ్ సమయంలో మారేడుమిల్లి లోతట్టు అటవీ ప్రాంతాల్లో కొన్ని ప్రెజర్ మైన్లు, ల్యాండ్ మైన్లు అమర్చినట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు ఈ మందుపాతరలను అమర్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పరిణామంతో ప్రాంతంలో అప్రమత్తతను మరింత పెంచారు. ప్రస్తుతం కూంబింగ్ నిర్వహిస్తున్న బలగాలు మందుపాతరలను వెలికితీసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే కొన్ని మైన్లను సురక్షితంగా నిర్వీర్యం చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన మందుపాతరల కోసం లోతట్టు ప్రాంతాలను జల్లెడపడుతూ గాలింపు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, మందుపాతరల నిర్వీర్య ప్రక్రియ పూర్తయ్యే వరకు పర్యాటకులు, స్థానికులు లోతట్టు అటవీ ప్రాంతాలకు వెళ్లొద్దని పోలీసులు స్పష్టంగా హెచ్చరించారు. భద్రత దృష్ట్యా అధికారుల సూచనలను పాటించాలని, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. భద్రతా చర్యలు పూర్తయిన తరువాతే పర్యాటకులకు అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు.

## ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం




**అమరావతి,** ఆంధ్రప్రదేశ్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన ఏలూరు జిల్లా లోని భీమడోలు మండలం పరిధిలోని సూరప్పగూడెం వద్ద చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, ఈ ప్రమాదంలో ద్వారకా తిరుమలకు చెందిన సయ్యద్ రఫీ (19), శ్రీరామ్ (22), తిమ్మాపూర్‌కు చెందిన చరణ్‌కుమార్ (26) మృతి చెందారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న వీరిని గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై ముగ్గురూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు విల్సన్ వెల్లడించారు. గుర్తు తెలియని వాహనం వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వరుస రోడ్డు ప్రమాదాలు యువ ప్రాణాలను బలితీసుకుంటుండటంతో, వాహనదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ఆశ్చర్యం కలిగించిన వెండి ధర..




**హైదరాబాద్** దేశంలో గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు శరవేగంగా పెరుగుతున్నాయి. తాజాగా బులియన్ మార్కెట్‌లో వెండి ధర ఒక్కరోజులోనే ఊహించని రీతిలో భారీగా పెరిగి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. శుక్రవారం కిలో వెండి ధర రూ. 2,54,000గా ఉండగా, శనివారం ఏకంగా రూ. 20,000 పెరిగి రూ. 2,74,000కు చేరుకుంది. అంతకుముందు రోజు కూడా వెండి ధర భారీగా పెరిగిన సంగతి తెలిసిందే. గురువారం రూ. 2,45,000గా ఉన్న ధర శుక్రవారం రూ. 9,000 పెరిగి రూ. 2,54,000కు చేరింది.నిఇక బంగారం ధరలు కూడా పెరుగుదల బాటలోనే కొనసాగుతున్నాయి. ఇవాళ 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 1,200 పెరిగి రూ. 1,41,220కు చేరింది. అదే సమయంలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 1,100 పెరిగి రూ. 1,28,350గా నమోదైంది. వరుసగా వస్తున్న ఈ పెరుగుదల బులియన్ మార్కెట్‌లో పెట్టుబడిదారుల దృష్టిని మరింతగా ఆకర్షిస్తోంది.నిద్రవ్యోల్బణం, అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి, ఆర్థిక హెచ్చుతగ్గులు వంటి కారణాలతో పెట్టుబడిదారులు భద్రమైన లోహాల వైపు మొగ్గు చూపుతున్నారు. తరతరాలుగా బంగారం, వెండిని స్థిరమైన పెట్టుబడులుగా భావిస్తుండగా, ప్రస్తుతం వెండి ధరలు బంగారాన్ని మించిపోయే వేగంతో పెరుగుతున్నాయి. దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం వెండి మంచి ఎంపికగా మారుతోందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ వేగం కొనసాగితే రానున్న రోజుల్లో బంగారం, వెండి ధరలు మరింత ఎత్తులకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# విజయవాడలో స్విగ్గీ స్పీడ్ డెలివరీకి విస్తరిస్తున్న ఆదరణ




**విజయవాడ** విజయవాడ నగరంలో ప్రజల జీవనశైలి వేగంగా మారుతున్నదానికి నిదర్శనంగా స్విగ్గీ స్పీడ్ డెలివరీ సేవలు నిలుస్తున్నాయి. రోజువారీ అవసరాల సరుకుల నుంచి ప్రత్యేక ఉత్పత్తుల వరకూ అతి తక్కువ సమయంలో ఇంటి తలుపు వద్దకే సరుకులు చేరడం నగరవాసులను విపరీతంగా ఆకర్షిస్తోంది. ఈ వేగవంతమైన సేవలు నిత్యజీవితంలో భాగంగా మారుతున్నాయని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి.నిఇన్‌స్టామార్ట్ విడుదల చేసిన నివేదిక ప్రకారం 2025 సంవత్సరంలో విజయవాడలో ఒక వినియోగదారుడు ఏడాది మొత్తంలో ఏకంగా రూ. 3.62 లక్షల విలువైన సరుకులను ఆర్డర్ చేశాడు. ఇది నగరంలోని కొనుగోలు సామర్థ్యాన్ని మాత్రమే కాదు, సౌకర్యాలపై పెరుగుతున్న ఆధారాన్ని కూడా స్పష్టంగా చూపిస్తోంది. అవసరమైన వస్తువులు వెంటనే అందుబాటులోకి రావడంతో ప్రజలు దుకాణాలకు వెళ్లే అవసరం తగ్గుతోందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.నిదేశవ్యాప్తంగా స్విగ్గీ వినియోగ ధోరణులను పరిశీలిస్తే విజయవాడ కూడా కీలక స్థానం దక్కించుకుంటోంది. హైదరాబాద్‌లో ఒక వినియోగదారుడు 2025లో రూ. 4.3 లక్షలు ఖర్చు చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలవగా, విజయవాడలో మరో ముగ్గురు వినియోగదారులు కూడా ఏడాదిలో రూ. 3 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లు నివేదిక వెల్లడించింది. ఈ గణాంకాలు విజయవాడ ప్రజలు డిజిటల్ కొనుగోళ్లను ఎంత వేగంగా స్వీకరిస్తున్నారో సూచిస్తున్నాయి.నిమొత్తంగా చూస్తే వేగవంతమైన డెలివరీ, సమయం ఆదా కావడం, సౌకర్యవంతమైన కొనుగోలు అనుభవం వంటి అంశాలు విజయవాడలో స్విగ్గీ స్పీడ్ డెలివరీ సేవలకు పెరుగుతున్న ఆదరణకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. భవిష్యత్తులో ఈ తరహా సేవలు మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పర్సనల్ లోన్ తీర్చకుండానే రుణగ్రహీత మరణిస్తే ఏం జరుగుతుంది..?





**హైదరాబాద్** జీవితంలో అనుకోని పరిస్థితులు ఎప్పుడైనా ఎదురవుతాయి. అత్యవసర అవసరాల కోసం చాలా మంది వ్యక్తిగత రుణాలు తీసుకుంటారు. అయితే లోన్ పూర్తిగా చెల్లించకముందే రుణగ్రహీత మరణిస్తే ఆ అప్పు పరిస్థితి ఏమవుతుంది అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఈ విషయంపై ముందుగానే అవగాహన ఉండటం రుణగ్రహీత కుటుంబసభ్యులకు, వారసులకు ఎంతో ఉపయోగపడుతుంది.నిసాధారణంగా పర్సనల్ లోన్ అనేది భద్రత లేని రుణం. అంటే రుణం మంజూరు చేసే సమయంలో బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు రుణగ్రహీత ఆస్తులను తాకట్టు పెట్టించవు. అందువల్ల రుణగ్రహీత మరణించిన వెంటనే బ్యాంకులు నేరుగా ఆస్తులను జప్తు చేయలేవు. అయితే అప్పు రాబట్టుకోవడానికి వారు ఇతర మార్గాలను అనుసరిస్తారు.నిమొదటగా రుణానికి సంబంధించిన లోన్ ప్రొటెక్షన్ ఇన్సూరెన్స్ ఉందా లేదా అనే విషయాన్ని బ్యాంకులు పరిశీలిస్తాయి. అలాంటి బీమా పాలసీ ఉంటే మిగిలిన లోన్ మొత్తాన్ని బీమా సంస్థ నుంచి క్లెయిమ్ చేస్తాయి. అలా ఇన్సూరెన్స్ ద్వారా మొత్తం చెల్లించబడితే రుణ ఖాతాను మూసివేస్తారు. ఈ పరిస్థితిలో మృతుడి కుటుంబంపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదు.నిబీమా లేకపోతే బ్యాంకులు రుణగ్రహీతతో పాటు లోన్ తీసుకున్న సహ రుణగ్రహీత ఉన్నాడా అని చూస్తాయి. కో అప్లికెంట్ ఉన్నట్లయితే మిగిలిన లోన్ మొత్తాన్ని అతడే చెల్లించాల్సి ఉంటుంది. అలాగే గ్యారెంటర్ ఉన్న సందర్భాల్లో కూడా అప్పు తీర్చే బాధ్యత అతడిపై పడుతుంది.నిఈ రెండూ లేని పరిస్థితిలో రుణగ్రహీతకు చెందిన ఆస్తులపై బ్యాంకులు దృష్టి పెడతాయి. మృతుడి బ్యాంక్ ఖాతాల్లో ఉన్న సొమ్ము, పెట్టుబడులు, బంగారం, స్థిరాస్తి వంటి వాటి నుంచి మిగిలిన రుణాన్ని రికవరీ చేసే అవకాశం ఉంటుంది. రుణగ్రహీతకు బీమా పాలసీల ద్వారా వచ్చే మొత్తంలోనుంచి కూడా లోన్‌ను సర్దుబాటు చేయవచ్చు.నిసాధారణంగా రుణగ్రహీత వారసులు వ్యక్తిగతంగా అప్పు చెల్లించాల్సిన అవసరం ఉండదు. కానీ రుణ నిబంధనల్లో వారసులపై బాధ్యత ఉంటే లేదా వారసత్వంగా ఆస్తులు పొందినట్లయితే, ఆ ఆస్తుల విలువ మేరకు లోన్‌ను రికవరీ చేసే అవకాశం బ్యాంకులకు ఉంటుంది.నిఅత్యంత అరుదైన సందర్భాల్లో పై మార్గాలన్నీ ఫలించకపోతే బ్యాంకులు ఆ లోన్‌ను రైటాఫ్ చేస్తాయి. అప్పుడు ఆ రుణాన్ని నష్టంగా పరిగణించి తమ ఖాతాల్లో నమోదు చేస్తాయి. అందువల్ల పర్సనల్ లోన్ తీసుకునే సమయంలో ఇన్సూరెన్స్, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం.

# ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ ఖాతాలున్నాయా?




**హైదరాబాద్** ఉద్యోగాలు మారే సమయంలో చాలామంది తమ పాత పీఎఫ్ ఖాతా వివరాలను కొత్త సంస్థకు ఇవ్వకపోవడంతో ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ ఖాతాలు ఏర్పడుతున్నాయి. ఇది చిన్న విషయంలా కనిపించినా, భవిష్యత్తులో వడ్డీ నష్టం, పన్ను సమస్యలు, ఉపసంహరణ సమయంలో ఆటంకాలకు దారి తీసే అవకాశం ఉంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి ఉద్యోగికి ఒకే యూనివర్సల్ అకౌంట్ నంబర్ మాత్రమే ఉండాలి. అందుకే ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ ఖాతాలు ఉన్నవారు తప్పనిసరిగా వాటిని విలీనం చేసుకోవాల్సిన అవసరం ఉంది.నిసాధారణంగా ఉద్యోగి ఉద్యోగం మారినప్పుడు పాత యూనివర్సల్ అకౌంట్ నంబర్‌ను తెలియజేయకపోతే కొత్త యజమాని మరో నంబర్‌ను సృష్టిస్తాడు. అలాగే ఆధార్, పాన్ వివరాల్లో తేడాలు, పేరు లేదా పుట్టిన తేదీ సరిపోలకపోవడం, మునుపటి సంస్థ నిష్క్రమణ తేదీని నమోదు చేయకపోవడం వంటివి కూడా కొత్త అకౌంట్ ఏర్పడటానికి కారణమవుతాయి. ఇలా ఏర్పడిన అదనపు ఖాతాలు మూడేళ్లకు పైగా నిష్క్రియంగా ఉంటే వాటిపై వడ్డీ ఆగిపోవచ్చు. అలాగే ఐదు సంవత్సరాల నిరంతర సేవ నిరూపణ కష్టమై పన్ను భారం పెరిగే ప్రమాదం ఉంది.నివిలీనానికి ముందుగా ఆధార్, పాన్, పీఎఫ్ రికార్డుల్లో పేరు, పుట్టిన తేదీ, లింగం పూర్తిగా సరిపోతున్నాయా లేదా తనిఖీ చేసుకోవాలి. ఆధార్ సీడింగ్, ధృవీకరణ పూర్తిగా ఉండాలి. మునుపటి యజమాని నిష్క్రమణ తేదీని సరిగ్గా నమోదు చేశాడా లేదా కూడా చూసుకోవాలి. ఇవన్నీ సరిగా లేకపోతే విలీనం తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుంది.నిపీఎఫ్ ఖాతాల విలీనం కోసం ఆన్‌లైన్ విధానం అందుబాటులో ఉంది. ఏకీకృత పోర్టల్‌లో లాగిన్ అయి 'వన్ మెంబర్ వన్ పీఎఫ్ అకౌంట్' ఎంపికను ఎంచుకుని, వ్యక్తిగత వివరాలను ధృవీకరించాలి. అనంతరం పాత అకౌంట్ వివరాలు నమోదు చేసి, ప్రస్తుత లేదా మునుపటి యజమాని ధృవీకరణకు పంపాలి. దరఖాస్తు సమర్పించిన తర్వాత ట్రాకింగ్ నంబర్ ద్వారా స్థితిని తెలుసుకోవచ్చు. పోర్టల్ పనిచేయని సందర్భాల్లో ప్రస్తుత, పాత యూనివర్సల్ అకౌంట్ నంబర్లు, ఆధార్ ప్రకారం పేరు, నమోదు చేసిన మొబైల్ నంబర్‌తో ఈమెయిల్ ద్వారా కూడా అభ్యర్థన పంపవచ్చు.నిసాధారణంగా విలీన ప్రక్రియ పూర్తవడానికి 20 నుంచి 30 రోజులు పడుతుంది. విలీనం పూర్తయిన తర్వాత పాత అకౌంట్ నిష్క్రియంగా మారి, మొత్తం పీఎఫ్ నిల్వ ఒకే క్రియాశీల అకౌంట్‌కు జత అవుతుంది. సమస్యలు రాకముందే పీఎఫ్ ఖాతాలను విలీనం చేసుకోవడం ఉద్యోగులకు ఆర్థిక భద్రతను కల్పిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# చెవి నొప్పికి ఇంట్లోనే పరిష్కారం..



చెవి నొప్పి, పన్ను నొప్పి వస్తే భరించడం కష్టమే. ఇక చెవి నొప్పి అయితే మరింత బాధ పెడుతుంది. కొన్ని సార్లు ఈ నొప్పి ఇలా వచ్చి అలా వెళ్లిపోతుంది.కానీ కొన్ని సార్లు మాత్రం రింగింగ్ అనే శబ్దం చేస్తూ ఇబ్బంది పెడుతుంటుంది. ఇలా మీకు వినిపిస్తే మీ చెవి ఇన్ఫెక్షన్ కు గురి అయినట్టే. అంతేకాదు మీ చెవిలో బ్యాక్టీరియా చేరినట్టే అని అర్థం చేసుకోండి. దీని వల్లనే ఇన్ఫెక్షన్ వస్తుంది. ఈ చెవి ఇన్ఫెక్షన్ ను ముందుగానే తెలుసుకొని ఇంట్లోనే కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుందట. ఇంతకీ అవేంటి అంటే..చేతులను శుభ్రంగా ఉంచుకోవాలి. వీటి ద్వారా బ్యాక్టీరియా, వైరస్ లు ఎక్కువగా వ్యాపిస్తాయి. ముక్కు, నోటిని తాకాలి అనుకుంటే ముందుగా చేతులను కచ్చితంగా సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోరు ముక్కు ను కూడా టిష్యూ తో అడ్డం పెట్టుకోవాలి. సమయానికి టిష్యూ దగ్గర లేకపోతే చేతులు అడ్డం పెట్టి చేతులు శుభ్రంగా కడుక్కోండి. ధూమపానం వల్ల చెవి నొప్పి వస్తుందట. దీని వల్ల యూ స్టేషియన్ ట్యూబ్ లను చికాకు పెడతాయి. దీని వల్ల చెవి ఇన్ఫెక్షన్ కు గురి అవుతుంది. పిల్లలకు న్యుమోకాకల్ టీకాలను వేయించాలి. దీని వల్ల చెవి నొప్పి రాదట. ఉన్నా కూడా తగ్గుతుంది. అంతేకాదు ఇన్ఫెక్షన్ తగ్గిస్తుంది ఈ టీకా. చిన్న పిల్లలకు బ్రెస్ట్ ఫీడిరగ్ ఇవ్వడం వల్ల కూడా చెవి సమస్యలు తొలిగిపోతాయట. ఇందులో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. దీని వల్ల చెవి ఇన్ఫెక్షన్ దూరం అవడమే కాదు ఇతర అనారోగ్య సమస్యలు కూడా దరి చేరవు. చెవులను ఎప్పుడు కూడా వెచ్చగా ఉంచుకోవాలి అంటారు నిపుణులు. చెవులను వెచ్చగా ఉ ంచడం వల్ల ఇన్ఫెక్షన్ లు రావు. వైరస్, బ్యాక్టీరియాలు చల్లని వాతావరణంలో బాగా వృద్ధి చెందుతాయి. అందుకే వెచ్చదనం బెటర్. ఇక ఇయర్ డ్రాప్స్ ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. ఐబుప్రోఫెన్ లేదా ఎసిటమినోఫెన్ వంటి మందుల వల్ల పరిష్కారం ఉంటుంది కాబట్టి ఉపయోగించండి. కానీ ఒకసారి వైద్యులను సంప్రదించడం మంచిది అని గుర్తు పెట్టుకోండి.

# పిల్లలకు ఎలాంటి ఆహారం ఇస్తున్నారు?




ప్రస్తుతం మలబద్ధకం సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఈ సమస్య చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు కూడా సామాన్యంగా వస్తుంటుంది. అయితే ఆహార పదార్థాలు, ఆహార అలవాట్లే దీనికి కారణం అంటారు నిపుణులు.తిన్న ఆహారం సరిగా జీర్ణం అవదు. దీని వల్ల కూడా మలబద్ధకం సమస్య వస్తుందట. అయితే చిన్న పిల్లలకు కూడా ఈ సమస్య వస్తుంది. మరి మీ పిల్లలను ఈ సమస్య వేధించవద్దు అంటే ఏం చేయాలో ఓ సారి చూసేద్దాం. చాలా మంది పిల్లలకు ఎప్పుడు కూడా పప్పు అన్నం పెడుతుంటారు. ప్రతి రోజు ప్రతి పూట కూడా పప్పు అన్నమే తినిపిస్తుంటారు. కొందరు పప్పు అన్నంతో పాటు పెరుగు అన్నం ఆడ్ చేస్తారు. చాలా మంది పిల్లలను మీరు అడిగితే కూడా ఇదే మాట చెబుతారు. పప్పు అన్నమో లేదా పెరుగు అన్నమో తిన్నామని సమాధానం ఇస్తుంటారు. మరి కేవలం ఈ పప్పు, పెరుగుల వల్ల పిల్లల పెరుగుదలకు కావాల్సిన విటమిన్లు, ప్రోటీన్లు, మినరల్స్ అందుతాయా అనే విషయాలను ఆలోచించరు. పప్పు పిల్లలకు బలం. కానీ పప్పు, పెరుగు జీర్ణం అవడానికి ఎలాంటి పదార్థాలను వారికి అందిస్తున్నాము అనేది కూడా దృష్టిలో పెట్టుకోవాలి. అయితే పిల్లలకు పీచు పదార్థాలను అలవాటు చేయాలి. ప్రతి రోజు వారికి ఇచ్చే భోజనం తో పాటు ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. నమిలి తినడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. కొందరు పిల్లలు వీటిని ఇష్టపడరు. పప్పులో ఆకుకూరలు వేయాలి. ఇక పిల్లలకు తోటకూర చాలా మంచిది. అందుకే పప్పులో ఆకుకూరలు వేయండి. తోటకూర వారి డైట్ లో భాగం చేయండి. పాలకూరను కూడా ఎక్కువగా పెడుతుంటారు. ఈ పాలకూర కంటే కూడా తోటకూర వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయట. మరి మీ పిల్లలు ఆరోగ్యం మీ చేతుల్లో ఉంది కాబట్టి జర జాగ్రత్త. ఇప్పటి నుంచే పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటం వల్ల వయసు పెరుగుతున్న కొద్ది వారికి ఎలాంటి సమస్యలు రావు అని గుర్తు పెట్టుకోండి.

# గుమ్మడి గింజల ప్రయోజనాలు



ప్రస్తుతం తృణధాన్యాలను ఎక్కువగా తీసుకుంటున్నారు చాలామంది. పొద్దున మొలకల నుంచి రాత్రి స్నాక్స్ అంటూ ఏదో ఒకరకంగా వీటిని తీసుకుంటారు. డైట్ లో భాగం చేసుకుంటున్నారు వీటిని. వీటి వల్ల ఆరోగ్యం కూడా బాగుంటుంది. అయితే ఇలాంటి తృణధాన్యాలలో గుమ్మడి గింజలకు కూడా చాలా ప్రాధాన్యత ఉంది. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, కొవ్వులు, మెగ్నీషియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉ ంటాయి. ఒకసారి ఈ సూపర్ ఫుడ్ గురించి మరింత వివరంగా తెలుసుకుందాం. బరువు నియంత్రణ.. గుమ్మడి గింజలలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అంతే కాదు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది కాబట్టి మీ బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు పెరగడాన్ని నియంత్రించడంలో ఇవి ఉ పయోగపడుతాయి. భోజనం తర్వాత ఈ గుమ్మడి గింజలను తింటే కడుపు నిండుగా మారి అతిగా ఆహారం తినరు.మెండుగా మెగ్నీషియం.. ఇందులో మెగ్నీషియం మెండుగా ఉంటుంది. కండరాలు, నరాల పనితీరులో మెగ్నీషియం మంచి పాత్ర పోషిస్తుంది. కండరాల సంకోచాలను, న్యూరోట్రాన్స్మిట ర్ కార్యకలాపాలను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. నాడి వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. నొప్పులు, కండరాల తిమ్మిర్లు వంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చు. ఆరోగ్యకరమైన కొవ్వులు.. గుమ్మడి గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తాయి. వీటి కొవ్వులో ఎక్కువగా మోనో అన్ శాచురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఇంకా గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.సంతానోత్పత్తి.. పురుషులలో సంతానోత్పత్తిని పెంచుతాయి ఈ గుమ్మడి గింజలు. క్రమం తప్పకుండా వీటిని తింటే పురుషులకు మేలు జరుగుతుంది. శీఘ్రస?లనం సమస్యలు, లెంగిక ప్రేరణతో సహా సంతానోత్పత్తి సమస్యలను పెంచడంలో సహాయం చేస్తాయి ఈ గింజలు.

# తిన్న వెంటనే నీరు తాగుతున్నారా?



రోజు కొన్ని అలవాట్లు ఉంటాయి. వాటి వల్ల ఆరోగ్యానికి కొన్ని సార్లు మేలు చేస్తే మరికొన్ని సార్లు చెడు జరుగుతుంది. మీరు చేసే చిన్న చిన్న తప్పులే మీ ఆరోగ్యాన్ని ఇబ్బంది పెడుతాయి. శాశ్వతంగా మీకు ఇబ్బంది కూడా జరుగుతుంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే అలవాటు మీలో చాలా మందికి ఉండవచ్చు. అదేంటి అనుకుంటున్నారా? అన్నం తిన్న తర్వాత మీరు నీరు తాగుతారా? ఇది ఎవరైనా చేస్తారు కదా అనుకుంటున్నారా? అయితే ఒకసారి ఇది చదివేసేయండి.ఏది తిన్నా కొందరు వెంటనే నీరు తాగుతుంటారు. స్వీట్లు తిన్నా, టీ, కాఫీలు తాగినా సరే వెంటనే నీరు తాగుతుంటారు. తినే కంటే ముందు, తిన్న తర్వాత నీరు తాగడం చాలా మందికి అలవాటు. అంతేకాదు కొందరు అన్నం తిన్న తర్వాత వెంటనే నీరు తాగుతుంటారు. కొందరు అన్నం తింటూ కూడా మధ్య మధ్యలో నీరును తాగుతుంటారు. కానీ ఇలా చేయడం చాలా ప్రమాదకరమైన అలవాటు అంటారు నిపుణులు. అన్నం తిన్న తర్వాత వెంటనే నీటిని సేవించవద్దట. ఇలా చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయట. అన్నం తిన్న తర్వాత వెంటనే నీరును తాగకుండా 20 నుంచి 30 నిమిషాల తర్వాత నీటిని తాగాలట. అన్నం తిన్న తర్వాత తట్టుకున్నట్లు లేదా కచ్చితంగా తాగాలి అనిపిస్తే ఒక స్విప్ తాగి వదిలేయండి. కానీ కొందరు ఇక లైఫ్ లో వాటర్ దొరకవేమో అన్నట్టుగా ఒక రెండు గ్లాసులు తాగుతుంటారు. కానీ ఇలా చేయకుండా కాస్త వాటర్ మాత్రమే తీసుకోండి అంటూ సలహా ఇస్తున్నారు నిపుణులు. ఇక తిన్న వెంటనే నడస్తుంటారు కొందరు. నడకను కూడా పరుగులా చేస్తుంటారు. ఇలా కూడా చేయవద్దట. తిన్న తర్వాత నడవకుండా వజ్రాసనంలో కూర్చోవడం వల్ల చాలా లాభాలు ఉంటాయట. అయితే తిన్న ఆహారం జీర్ణం అవడం చాలా ముఖ్యం. కానీ తెలిసి తెలియక చేసే తప్పుల వల్ల ఆహారం జీర్ణం అవదు. అందులోని ఒక మిస్టేక్ తిన్న వెంటనే నీటిని తాగడం అంటారు నిపుణులు. మరి తెలుసుకున్నారు కదా ఇప్పటి నుంచి తిన్న తర్వాత వెంటనే ఎక్కువ నీటిని తీసుకోకండి. అర్జెంట్ అనిపిస్తే ఒక స్విప్ వేయండి.

## తనయుడి టాలెంట్ చూసి తెగ ఫిదా అవుతున్ననాని..



**హైదరాబాద్** ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా పరిశ్రమలోకి అడుగుపెట్టి కష్టపడి స్టార్ హీరోగా ఎదిగిన న్యాచురల్ స్టార్ నాని మరోసారి ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. నటుడిగా మాత్రమే కాకుండా వ్యక్తిగత జీవితంలోనూ సరళతకు, కుటుంబానికి ఇచ్చే విలువకు నాని ఎప్పుడూ ఆదర్శంగా నిలుస్తుంటారు. తాజాగా ఆయన తనయుడు అర్జున్ ప్రతిభకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.నిఅసిస్టెంట్ డైరెక్టర్‌గా సినీ ప్రయాణాన్ని ప్రారంభించి, ఆపై సెకండ్ హీరోగా, తర్వాత కథానాయకుడిగా ఎదిగిన నాని వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. 'దసరా', 'హాయ్ నాన్న', 'అంటే సుందరానికి', 'హిట్ 3' వంటి విభిన్న చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన నాని, త్వరలో 'ది పారడైజ్' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు.నిఇదిలా ఉండగా, ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో నాని తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ముఖ్యంగా తన కొడుకు అర్జున్ టాలెంట్ గురించి మాట్లాడుతూ గర్వంగా చెప్పారు. ప్రస్తుతం అర్జున్ సంగీతం, స్కేటింగ్ నేర్చుకుంటున్నాడని, చిన్న వయసులోనే పియానో నేర్చుకుని తన సినిమాల్లోని పాటలను అద్భుతంగా వాయించి వినిపిస్తుంటాడని నాని తెలిపారు. ఈ వయసులోనే పియానోపై అంత పట్టుదలతో వాయించడం చూస్తే అతడికి సంగీతంపై నిజమైన ఆసక్తి ఉందని టీచర్లు కూడా చెబుతున్నారని నాని పేర్కొన్నారు. భవిష్యత్తులో తన సినిమాకు మ్యూజిక్ ఇస్తాడేమో అని సరదాగా వ్యాఖ్యానిస్తూ నవ్వులు పూయించారు.నిఇంతకుముందు కూడా అర్జున్ పియానో వాయిస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా నిర్వహించిన హెషమ్ రిథమ్ నైట్ కార్యక్రమంలో అర్జున్ పియానోపై అద్భుతంగా ప్రదర్శన ఇవ్వడం చూసి నాని తెగ ఫిదా అయ్యాడు. ఆ క్షణాలను చూపించే వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. చిన్నారిలో కనిపిస్తున్న సహజమైన ప్రతిభ, ఆత్మవిశ్వాసం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.నినాని తనయుడు భవిష్యత్తులో సినిమాల వైపు, ముఖ్యంగా సంగీత దర్శకత్వం వైపు అడుగులు వేయవచ్చని అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే సినీ ప్రముఖుల పిల్లల్లో సంగీతంపై ఆసక్తి పెరుగుతున్న తరుణంలో, అర్జున్ పేరు కూడా ఈ జాబితాలో చేరింది. మొత్తానికి తనయుడి టాలెంట్ చూసి నాని ఆనందపడుతున్న ఈ క్షణాలు ఇప్పుడు అభిమానులకు కూడా ప్రత్యేక ఆనందాన్ని ఇస్తున్నాయి.

## స్టెప్పులతో స్టేజ్ ఊపిన చిరు వెంకీ




**హైదరాబాద్** టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ సంక్రాంతికి అసలైన పండుగ వాతావరణం కనిపిస్తోంది. సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం మన శంకరవరప్రసాద్‌గారు. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ కీలక అతిథి పాత్రలో కనిపించనున్నాడనే వార్త మొదటి నుంచే అభిమానుల్లో భారీ అంచనాలను రేపింది. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ప్రచార వేగం పెంచింది చిత్రబృందం.నిఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన ఆర్ యూ రెడీ అంటూ సాగే సాంగ్ ప్రోమో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ ప్రోమోలో చిరంజీవి తన ప్రత్యేకమైన గ్రేస్, ఎనర్జీతో స్టెప్పులు వేస్తుండగా, వెంకటేష్ తనదైన స్టైల్, ఎక్స్‌ప్రెషన్స్‌తో స్క్రీన్‌ను నింపాడు. ఇద్దరు స్టార్ హీరోలు కలిసి డాన్స్ చేయడం చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. చిరు వెంకీ కాంబినేషన్ మళ్లీ వెండితెరపై కనిపించడం ఒక పండుగలా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.నిపూర్తి మాస్ టచ్‌తో రూపొందిన ఈ పాట ప్రోమో సినిమాపై ఉన్న హైప్‌ను మరింత పెంచింది. సంక్రాంతి సీజన్‌లో కుటుంబ ప్రేక్షకులతో పాటు మాస్ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా ఈ సినిమా రూపొందిందని ప్రోమో స్పష్టంగా తెలియజేస్తోంది. అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, చిరంజీవి వెంకటేష్‌ల స్టార్ పవర్ కలగలిపిన ఈ చిత్రం సంక్రాంతి రేసులో ముందుండబోతుందనే అంచనాలు టాలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

## కోహ్లీని దాటేసిన కుర్రాళ్లు..



**హైదరాబాద్** దేశవాళీ క్రికెట్‌లో ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 208 పరుగులు చేసి అద్భుత ఫామ్‌లోకి వచ్చినప్పటికీ, ఈ టోర్నీలో ఐదుగురు యువ ఆటగాళ్లు అతడిని కూడా దాటేస్తూ పరుగుల వరద పారిస్తున్నారు. అనుభవం, పేరు ప్రతిష్ట ఉన్న ఆటగాళ్లకే సవాల్ విసురుతూ ఈ కుర్రాళ్లు బ్యాట్‌తో వీరబాదుడు బాదుతున్నారు.నికర్ణాటక ఓపెనర్ దేవదత్ పడిక్కల్ ఈ టోర్నీలో అసాధారణ ఫామ్‌లో ఉన్నాడు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ వరుసగా రెండు సెంచరీలు బాది మొత్తం 271 పరుగులతో పరుగుల పట్టికలో అగ్రస్థానంలో నిలిచాడు. సగటు 135.50తో పాటు దూకుడైన ఆటతీరుతో ప్రత్యర్థి బౌలర్లకు నిద్ర లేకుండా చేస్తున్నాడు. విదర్భ బ్యాటర్ ధ్రువ్ షోరే కూడా ఏమాత్రం తగ్గకుండా రెండు ఇన్నింగ్స్‌ల్లో రెండు సెంచరీలు బాది 245 పరుగులు సాధించాడు. ఒక ఇన్నింగ్స్‌లో నాటౌట్‌గా నిలవడం వల్ల అతని సగటు 245గా ఉండటం విశేషంగా మారింది.నిసౌరాష్ట్ర తరఫున ఆడుతున్న సమర్ గజ్జర్ నిలకడైన ఆటతో జట్టుకు కీలకంగా మారాడు. రెండు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీతో 215 పరుగులు చేసి మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఉత్తరప్రదేశ్ వికెట్ కీపర్ బ్యాటర్ ఆర్యన్ జుయల్ కూడా తన దూకుడు బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. రెండు మ్యాచ్‌ల్లో 214 పరుగులు చేసి నాలుగో స్థానంలో నిలిచిన అతడు ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీతో బౌండరీల వర్షం కురిపించాడు. ఒడిశా యువ బ్యాటర్ స్వస్తిక్ పీపీ సమల్ తొలి మ్యాచ్‌లోనే డబుల్ సెంచరీ బాది సంచలనం సృష్టించాడు. రెండో మ్యాచ్‌లో ఖాతా తెరవకపోయినా తొలి మ్యాచ్‌లో చేసిన భారీ పరుగుల వల్ల మొత్తం 212 పరుగులతో టాప్ 5లో చోటు దక్కించుకున్నాడు.నిఏది ఏమైనా విరాట్ కోహ్లీ సాధించిన 208 పరుగుల మార్కును ఈ ఐదుగురు యువ ఆటగాళ్లు అధిగమించడం దేశవాళీ క్రికెట్‌లో కొత్త తరం దూకుడును స్పష్టంగా చూపిస్తోంది. భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలోనూ వీరే టీమిండియాకు కీలకంగా మారతారన్న ఆశలను ఈ ప్రదర్శనలు మరింత బలపరుస్తున్నాయి.

## కెనడాలో తొలి క్రికెట్ అకాడమీ ప్రారంభించిన ఢిల్లీ క్యాపిటల్స్

**హైదరాబాద్** ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ అంతర్జాతీయ స్థాయిలో తన క్రికెట్ కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే లండన్‌లో అంతర్జాతీయ క్రికెట్ అకాడమీని నిర్వహిస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ తాజాగా ఉత్తర అమెరికా ఖండంలో అడుగుపెట్టింది. కెనడాలోని అంటారియో రాష్ట్రం మిస్సిసాగా నగరంలో తమ తొలి క్రికెట్ అకాడమీని అధికారికంగా ప్రారంభించింది. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇది రెండో అంతర్జాతీయ అకాడమీగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ వేగంగా విస్తరిస్తున్న దేశాలలో కెనడా ఒకటిగా ఉండటంతో అక్కడి యువ ప్రతిభను గుర్తించి తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ అడుగు వేసినట్లు ఫ్రాంచైజీ తెలిపింది.నిఈ అకాడమీ ద్వారా స్థానిక యువ క్రికెటర్లకు భారతదేశంలో అమలవుతున్న ఉన్నత ప్రమాణాల శిక్షణను అందించనున్నారు. ఇందుకోసం అంటారియో క్రికెట్ అకాడమితో ఢిల్లీ క్యాపిటల్స్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. 2026 జనవరిలో ట్రయల్స్ నిర్వహించి ప్రతిభావంతులైన ఆటగాళ్లను ఎంపిక చేసి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌తో పాటు శారీరక దృఢత్వం, మానసిక బలం పెంపొందించే విధంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించినట్లు సమాచారం.నిఈ సందర్భంగా ఢిల్లీ క్యాపిటల్స్ సీఈవో సునీల్ గుప్తా మాట్లాడుతూ కెనడాలో అకాడమీ ప్రారంభించడం ప్రపంచవ్యాప్త క్రికెట్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా అభివర్ణించారు. కెనడాలోని యువ క్రీడాకారులకు కూడా భారత క్రికెట్ శిక్షణా విధానాలను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. మరోవైపు అంటారియో క్రికెట్ అకాడమీ డైరెక్టర్ డెరెక్ పెరీరా ఈ భాగస్వామ్యం కెనడియన్ క్రికెట్ భవిష్యత్తును కొత్త దిశలో నడిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నిజీఎంఆర్, జేఎస్‌డబ్ల్యూ గ్రూపుల ఉమ్మడి యాజమాన్యంలో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ 2008లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభ సమయంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ పేరుతో ప్రయాణం మొదలుపెట్టి 2019లో ఢిల్లీ క్యాపిటల్స్‌గా కొత్త గుర్తింపును సంతరించుకుంది. ఇప్పుడు కెనడాలో అకాడమీ ప్రారంభంతో ఈ ఫ్రాంచైజీ అంతర్జాతీయ స్థాయిలో యువ క్రికెట్ అభివృద్ధికి మరింత బలమైన అడుగు వేసిందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com